# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 141 | వరంగల్ | సోమవారం, 16 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02




# భక్తి పరవశంతో శివనామస్మరణలు

- పాలకుర్తి సోమేశ్వరాలయంలో కల్యాణోత్సవం
- జనసంచారంతో పాలకుర్తి వీధుల సందడి
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(ధీరావత్ శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్ట్)

పాలకుర్తి వాణి: మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలు శివనామ స్మరణలతో మారుమోగినాయి. పాలకుర్తి లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ప్రధాన వీధులతోపాటు రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు భక్తుల జనసంచారం రాత్రంతా కనిపించింది. కళ్యాణోత్సవాన్ని లక్ష మంది తిలకించారు. ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది. భక్తులు తాకిడితో దర్శనానికి సుమారు 8 గంటల సమయం పట్టింది భక్తుల రద్దీ ఆలయంలో ఇంకా కొనసాగుతూ ఉంది. వృద్ధులు, చంటి బిడ్డల తల్లులు అవస్థలు పడ్డారు. సరైన ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని భక్తులు తెలిపారు.



## కమనీయం.. కల్యాణోత్సవం..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమేశ్వరాలయంలో కల్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామివార్లకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు, అర్చకులు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులతో సోమేశ్వరాలయం రాత్రంతా కిటకిట లాడగా డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్

సోమేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దర్శనానికి వచ్చిన విఐపి భక్తులు ఇష్టానుసారంగా వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేశారు. దీంతో సామాన్య భక్తులు నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థాన ముఖద్వారం వద్ద ఆర్టీసీ బస్సులు, పోలీసుల వాహనాల



ను సైతం ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేశారు. అడ్డగోలుగా వాహనాల పార్కింగ్ ను కట్టడి చేయాలని భక్తులు కోరుతున్నారు.



కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో

# పాగా ఏసేదేవరో!

- చైర్మన్, మేయర్ పదవుల కోసం నాయకుల కుర్చీలాట
- ఎన్నికకు సిద్ధం.. పక్కా ఏర్పాట్లతో బందోబస్తు

(కమ్మగారి రమేష్, సీనియర్ జర్నలిస్టు)

మునిసిపల్ ఎన్నికల్లో చివరి దశకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా తోపాటు జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు.. ప్రత్యేక సమావేశానికి హాజరుకావాలని గెలిచిన సభ్యులకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఎన్నిక పత్రాలు తీసుకొని రావాలని తెలియజేశారు. మొదట సంతకాల అనంతరం కోరముంటేనే చైర్మన్ ఎన్నికలు చేపడతారు. జనగామలో నువ్వా నేనట్లుగా కొనసాగుతోంది. స్వతంత్రులపైన అధికార విపక్ష నేతలు ఆధారపడుతున్నారు. తొర్రూరులో బారాస 9 వార్డులను గెలుచుకోగా కాంగ్రెస్ ఏడింటిలో బాగా వేసింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకోనున్నారు. జనగామ తొర్రూరు పీఠలపై సర్వత్ర ఆసక్తి కలుగుతుంది. ఏం జరుగుతుందో మరికొన్ని గంటల పాటు వేచి చూడాల్సిందే.









# సేవాలాల్ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** బాలాజీ, బంజారా కాలనీ, గుండ్ల సింగారం సేవాలాల్ ప్రాంగణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, బంజారా సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భోగ్ బండార్ నిర్వహించారు. రవి నాయక్, రాజు నాయక్, జవహర్లాల్, లాలూ నాయక్, వీ ఎన్ నాయక్, రమేష్ మాట్లాడుతూ.. సేవాలాల్ బంజారా సమాజానికి మార్గదర్శకుడు, ఆధ్యాత్మిక దిక్సూచి అని కొనియాడారు.





## వేయి స్తంభాల గుడిలో

# సీపీ పూజలు

**హనుమకొండ:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మహాశివరాత్రి పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న ఆయన, రుద్రేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. వేద పండితులు సీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. సీపీ మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.






# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల దాహం తీర్చడం కొరకు రామకో సిమెంటు సంస్థ ఆధ్వర్యంలో వేల 3 వేల మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, మల్లికార్జున ట్రేడర్స్ ప్రొప్రైటర్ మాచర్ల పుల్లయ్య. సంస్థ ప్రతినిధులు సేల్స్ ఆఫీసర్ షేక్ షాహిద్ వలి, ఇంజనీర్ సి హెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**తరిగొప్పుల, పాలకుర్తి వాణి :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు మండల పరిధిలో ఆదివారం నిర్వహించారు. సేవాలాల్ సేన గ్రామ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లావుడియా సుగుణ భీమా నాయక్, మాజీ MPTC భూక్యా జుమ్లాల్ నాయక్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. రాజశేఖర్, చందూలాల్ జాదవ్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మూడవత్ రాజు, తరిగొప్పుల మండల అధ్యక్షులు సభవత్ అల్పతి నాయక్, అమోస్, జగపతి, శ్రీనివాస్, అనిల్, జంపన్న, వినోద్ పాల్గొన్నారు.

# పాలకుర్తిలో పదివేల మంది భక్తులకు మహా అన్నదానం

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి సహకారంతో మహాశివరాత్రిని పురస్కరించుకొని పాలకుర్తిలో 10 వేల మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న విశాలమైన ప్రాంగణంలో అన్నదానంను ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ బ్లాక్ అధ్యక్షతన సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా అన్నదానం చేపట్టారు. పలువురు దాతలు వాటర్ బాటిల్స్ తో పాటు మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు ఉచితంగా జాతరలో పంపిణీ చేశారు. మహేందర్ రెడ్డి మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు







## ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశం

**పాలకుర్తిలోని విస్నూర్ రోడ్ లో ఓంసార్ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్, ఫార్మాసిస్ట్ కావలెను.**

**అర్హత ఉన్నావారు ఓంసార్ హాస్పిటల్ పాలకుర్తి నందు సంప్రదించగలరు.**

**కాంటాక్ట్ : 8374931595, 79810 99154**



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341